# పల్లెపల్లెనా గులాబీదండు

■ ఇంటింటి ప్రచారంలో బండ్లను గెలిపించాలని అభ్యర్థన

ధరూరు, నవంబర్ 4 : బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగ చేపట్టిన పల్లెకు పలకరింపు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ప్రచారం ద్వారా వీధులన్నీ గులాబీమయంగా మారాయి. గ్రామగ్రామాన బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రగతిని, ప్రజలందరికీ సంక్షేమం పంచిన సీఎం కేసీఆర్, కారుగుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. మండల కేంద్రంలో బీఅర్ఎస్ మండల అధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు ఇంటింటికీ కృష్ణన్న కార్యక్రమంలో పాల్గొని మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందిస్తూ కారుకే ఓటు వేసి మనపాలన మనం తెచ్చుకుందామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన పల్లె పరిశుభ్రంగ వుండాలి, మనమంతా ఆత్మగౌరవంతో ఉండాలంటే కార్ గుర్తే మనకు శరణ్యమన్నారు. రైతు, పాడి రైతులు, కులవృత్తులు, మహిళలు, ఒంటరి మహిళలు భరోసాగ వుండాలంటే బీఆర్ఎస్‌ను గెలపించాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, రాజారెడ్డి, రామన్న, వెంకటేశ్‌నాయుడు, అబ్రహం పాల్గొన్నారు.



ధరూరులో మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



గద్వాలలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధికి బాట**

గద్వాలటౌన్, నవంబర్ 4 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధికి బాట వేసినట్ల వుతున్నదని మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12, 26 వార్డుల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల ప్రజలతో సమస్యలపై మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరోసారి కృష్ణమోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపర్చాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్‌తోనే పట్టణ, వార్డుల అభివృద్ధికి సాధ్యమన్నారు. సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరవేసే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. కౌన్సిలర్ మురళి, జమన్‌సింగ్, నర్సింహులు, మధు తదితరులు పాల్గొన్నారు.



కేటీదొడ్డి : సుల్తాన్‌పురంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

**కేటీదొడ్డిలో..**

కేటీదొడ్డి, నవంబర్ 4 : ప్రజలందరికి ప్రగతిని పంచిన, సంక్షేమ వెలుగులతో సబ్బండ ప్రజలకు అండగా నిలిచిన బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని నాయకులు అన్నారు. ఇంటింటికీ కృష్ణన్న కార్యక్రమంలో భాగంగ శనివారం మండలంలోని సుల్తాన్‌పురం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తు కార్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో దినేశ్‌గౌడ్, వీరేశ్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 15 రోజుల్లో మిల్లర్లు బియ్యాన్ని అందించాలి

● కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల అర్బన్ నవంబర్ 4 : ఖరీఫ్, రబీకి సంబంధించిన సీఎంఅర్ కస్టమ్స్ బియ్యం 15 రోజుల్లో రైస్ మిల్లర్లు అందించాలని కలెక్టర్ వల్లూరుక్రాంతి అధికారులను అదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐడీవోసీ సమావేశం హాల్లో జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కో రైస్ మిల్లును రివ్యూ నిర్వహించి వారికి కేటాయించిన బియ్యం ఉన్న బ్యాలెన్స్‌ను మిల్లు కెపాసిటీని 15 రోజుల్లో ఖరీఫ్, రబీ ధాన్యాన్ని పూర్తి చేయాలని అదేశించారు. ప్రభుత్వానికి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ప్రభుత్వం నిర్ధేశించిన సమయంలో ఎందుకు బియ్యాన్ని సరఫరా చేయడం లేదని రైస్ మిల్లర్లను ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోగా బియ్యం అందించని పక్షంలో తగుచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు,డీఎస్‌వోరేవతి, డీఎంనిర్మలా, రైస్‌మిల్లర్లు ఉన్నారు.

## పజలకు అందుబాటులో ఉండాలి

గద్వాల, నవంబర్ 5 : పోలింగ్ స్టేషన్లు ప్రజలకు అందుబాటులో వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జోగుళాంబ గద్వాల కలెక్టర్ వల్లూరి క్రాంతి అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి, రాజకీయ పార్టీ ప్రతినిధులు,తాసీల్దార్‌లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలోని అలంపూర్, గద్వాల నియోజకవర్గాల పరిధిలో పోలింగ్‌స్టేషన్ల, వాటి లోకేషన్ మార్పులపై చర్చించి, ఏమైన మార్పులు, చేర్పులు వుంటే సమాచారం ఇవ్వాలని దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, తాసీల్దార్లు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలుచేయాలి

■ ఎస్పీ రితిరాజ్ సూచన

అలంపూర్, ఎర్రవల్లి, నవంబర్ 4 : అసెంబ్లీ ఎ న్నికల నేపథ్యంలో జిల్లాలోని చెక్ పోస్టులలో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎన్నిక ల కోడ్‌కు సమర్థవంతంగా అమలు చేయాలని ఎస్పీ రితిరాజ్ ఆదేశించారు. ఎన్నికల కోడ్ పర్యవేక్షణలో భాగంగా శనివారం నియోజకవర్గంలోని ఇ టిక్యాల, కోదండాపురం, అలంపూరు పోలీస్‌స్టేషన్‌లను వారు సందర్శించా రు. అలంపూర్-ర్యాలంపాడు వంతెన వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ అంకితభావంతో పని చేయాలన్నారు. సరిహద్దు పోలీసులతో సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, అలంపూర్ సీఐ రాజు, ఇటిక్యాల ఎసై, అలంపూరు ఎసై ఉన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలకోడ్‌ను సమర్ధవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ.రితురాజ్ తెలిపారు.



అలంపూర్ చెక్‌పోస్టులో పోలీసులతో మాట్లాడుతున్న ఎస్పీ రితిరాజ్

## నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

గద్వాల అర్బన్, నవంబర్ 4 : నిల్వ ఉంచిన మద్యాన్ని సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆబ్కారీశాఖ సీఐ గోపాల్ పేర్కొన్నారు. శనివారం విశ్వసనీయ సమాచారం మేరకు గట్టు మండలంలోని ఆలూరు గ్రామంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినట్లు సమాచారం రావడంతో అబ్కారీ బృందంతో తనిఖీ చేశారు. గ్రామానికి చెందిన కుర్వ గోవింద్ ఇంట్లో దాదాపు 150 పైగా మద్యం బాటిళ్లను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. మద్యం విలువ దాదాపు రూ.30వేలు ఉంటుందని అంచనా వేశారు. అనంతరం గోవిందుపై కేసు నమోదుచేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎసైలు రాజేందర్‌రెడ్డి, కృష్ణా, కానిస్టేబుల్ వేణు, ఉన్నారు.

## మద్యం, నగదు పట్టివేత

అలంపూర్/వడ్డేపల్లి, నవంబర్ 4 : ఎన్నికల తనిఖీల్లో భాగంగా ఎసై నరేశ్ వాహనాలు తనిఖీ చేస్తుండగా కొంకల గ్రామానికి చెందిన నాగరాజు గౌడ్ వద్ద నుంచి 7 లీటర్ల మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. బైక్‌ను, మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎసై తెలిపారు. అలంపూరు-ర్యాలంపాడు వంతెన వద్ద నిర్వహించిన తనిఖీల్లో శనివారం రాత్రి రూ.లక్ష నగదును అధికారులు పట్టుకున్నారు. కర్నూల్ జిల్లా పంచలింగాల గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి ఎటువంటి ఆధారాలు లేకుండా బైక్‌పై రూ.లక్ష నగదుతో అలంపూరు వైపు వెళ్తుండగా చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో పట్టుబడ్డాడని ఎసై రమేశ్ తెలిపారు. మండల పరిధిలోని క్యాతూరు గ్రామానికి చెందిన సోమనాద్రిగౌడ్ అలంపూరు మద్యం దుకాణం నుంచి క్యాతూరుకు బైక్‌పై 14లీటర్ల మద్యాన్ని తరలిస్తుండగా పట్టణం సమీపంలో వాహన తనిఖీల్లో భాగంగా పట్టుబడ్డట్టు ఎసై తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వడ్డేపల్లి, నవంబర్ 4 : శాంతినగర్‌లో తుంగభద్రానది నుంచి అక్రమంగా ఇసుకను తోలుతున్న ఇసుక ట్రాక్టర్లను శనివారం ఎస్సై నరేశ్ పట్టుకొని కేసు నమోదు చేశారు. మద్దూరు, పైపాడు స్టేజివద్ద ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేశామని, డ్రైవర్లు పారిపోయారని ఎస్సై తెలిపారు.

## ముగ్గురు బైండోవర్

మల్దకల్, నవంబర్ 4 : మండలంలోని పెద్దొడ్డి గ్రామానికి చెందిన రాజారెడ్డి, నేతువానిపల్లికి చెందిన తిమ్మప్ప, మల్దకల్ గ్రామానికి చెందిన తిమ్మప్పలను శనివారం ముందస్తుగా తాసీల్దార్ హరిక్రిష్ణ ముందు ముగ్గురిని బైండోవర్ చేసినట్లు ఎసై కల్యాణ్‌కుమార్ తెలిపారు. వీరిని సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘ 1 ’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

WANTED
★Wanted experienced teacher to teach Science subject for classes VI and VII. English medium background is must. Universal Central School, Mettugadda, Mahabubnagar. 9010133022.
NT-MBNR

WANTED
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

HOUSE FOR SALE
★New House for Sale: 2BHK, Shadnagar, Bypass Road, 140 Sq.yards, Ready to move @ 46,00,000/-. Ph: 7780577647.
NT-314413

ప్లాటు అమ్మబడును
భగీరథ కాలనీ రోడ్ నెంబర్ 7/B, తూర్పు ఫేసింగ్ కల్గిన 200 గజముల ప్లాటు అమ్మకమునకు కలదు. కాంపౌండ్ వాల్ కట్టి, గేటు పెట్టబడి ఉంది.
* క్లియర్ టైటిల్ * స్పాట్ రిజిస్ట్రేషన్
సంప్రదించాల్సిన ఫోన్ నెం.
6301465612
No brokers please, genuine parties may contact.

PLOT FOR SALE
★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794